# మీరు జర్నలిస్టులా ?

## కొన్ని సూచనలు- సలహాలు

ఎస్.వీరయ్య



నవతెలంగాణ
పబ్లిషింగ్ హౌస్

## బాధ్యతగా వ్యవహరించాలి

వార్తా పత్రికల మీద ప్రజలకు విశ్వాసం ఎక్కువ. పేపర్లో వార్త వచ్చిందంటే అదే నిజమని నమ్ముతారు. వార్తా పత్రికల గొప్ప చరిత్ర వల్లనే ప్రజలకు విశ్వాసం పెరిగింది కదా! కూర్చున్న కుర్చీని, హోదాను బట్టి మనిషి విలువ మారుతున్నట్టే పత్రికలో పని చేస్తున్నందువల్ల పాత్రికేయులకూ విలువ, గౌరవం పెరిగింది. వ్యక్తిగత సామర్థ్యం, వృత్తిపరమైన నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యత వంటి విషయాలతో నిమిత్తం లేకుండానే వీరిని ప్రజలు గౌరవిస్తారు. స్వశక్తికన్నా, స్థానబలం వల్ల వచ్చే ఈ గుర్తింపు నిలబెట్టుకోవాలి. తమ శక్తిసామర్థ్యాలను సరిగా అంచనా వేసుకొని నేర్చుకునేందుకు సిద్ధపడాలి. భేషజాలకు పోవద్దు. లోపం తనదేనని గుర్తించడం తొలి మెట్టు. తప్పు జరిగినందుకు సున్నితంగా స్పందించటం, పశ్చాత్తాపం చెందటం మలి మెట్టు. అప్పుడే నేర్చుకోవాలన్న తపన వెన్నాడుతుంది. మరోసారి తప్పు దొర్లకుండా చూసుకోవాలన్న అప్రమత్తత పెరుగుతుంది. ఈ విషయంలో నిజాయితీ ప్రదర్శించి లోపం సరిదిద్దుకోవాలి. పాఠకుల విశ్వాసం ఇనుమడింపజేసుకోవాలి. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే వ్యక్తిగతంగా సంబంధిత వ్యక్తి గౌరవం, విశ్వసనీయత కన్నా పత్రిక పరువు ప్రతిష్టలకు ముప్పు ఏర్పడుతుంది. తప్పు ఎవరు చేసారన్న విషయం పాఠకులకు అప్రస్తుతం. ఇది కేవలం అంతర్గత విషయం. తప్పునకు బాధ్యులను గుర్తించి చర్య తీసుకున్నారా లేదా అనే విషయంలో కూడా పాఠకులకు సంబంధం లేదు. వారికి సంబంధించినంత వరకు విశ్వసనీయమైన సమాచారం ఇచ్చారా లేదా అన్నదే ముఖ్యం. తప్పుడు సమాచారం ఇచ్చినప్పుడు పత్రిక విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతుంది.

## వార్తకు తగిన ఫొటో

వార్తకు తగిన ఫొటో ఉన్నపుడు చెప్పదలచిన విషయం స్పష్టంగా పాఠకులకు అర్థమవుతుంది. వార్తను అందంగా పరిచేందుకు కూడా అది తోడ్పడుతుంది.

విన్నదానికన్నా చదివిందీ ... చదివిన దానికన్నా చూసిందీ మనసులో నిలబడిపోతుంది. టీవీ వచ్చిన తర్వాత రేడియో వాడకం తగ్గిన విషయం తెల్సిందే. పత్రికలలో కూడా ఫొటోల వాడకం బాగా పెరిగింది. దృశ్యరూపానికున్న ప్రాధాన్యత అంతటిది. అందువల్లనే ప్రతి ముఖ్యమైన వార్తకు లేదా కథనానికి సాధ్యమైనంత వరకూ ఫొటో ఉపయోగించేందుకు ప్రయత్నిస్తున్నాం. అయినప్పటికీ వార్తకు తగిన ఫొటోలు తీసి పంపటంలో అనేక సందర్భాలలో విలేకరులు వెనుకబడుతున్నారు. తాను రాసే వార్త సారాంశం ఏమిటో, ఏ కోణంలో వివరిస్తున్నారో వార్త రాసే విలేకరికే స్పష్టత ఉంటుంది. అందువల్ల, వార్తకు తగిన రీతిలో ఫొటో తీయించుకోవల్సిన లేదా తీయవల్సిన బాధ్యత విలేకరిదే. ఫొటో ప్రాధాన్యతను అర్థం చేసుకున్నపుడు ఇది కష్టమైన పనేమీ కాదు. ఫొటోల ప్రాధాన్యత అర్థం చేసుకోవటంలో లోపం ఉన్నపుడు లేదా అశ్రద్ధ వల్ల సందర్భోచితమైన ఫొటోలు పంపడంలో విఫలమవుతారు.

## పరిశోధనాత్మక కథనం

వార్తా రచన ప్రక్రియలు అనేకం. రోజువారీ ఘటనలను వార్తలుగా మలచటం ఒక పద్ధతి. ఒక సమస్యకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించి రాసే కథనం మరొకటి. ఈ రెండింటికీ భిన్నమైంది పరిశోధనాత్మక కథనం. ఇది కష్టమైంది. దీని కోసం పాత్రికేయులకు తపన ఉండాలి. ప్రత్యేక శ్రద్ధ, సాధించాలనే పట్టుదల ఉండాలి. విశ్వసనీయమైన సమాచారం కోసం వనరులు వెతకటమే ఒక పెద్ద సమస్య, విషయం తెలిసిన వారు కూడా పాత్రికేయులకు చెప్పడానికి సిద్ధపడకపోవచ్చు. ఇవన్నీ అధిగమించి, అంతిమంగా సమాచారం సేకరించటమే లక్ష్యంగాపట్టుదలతో కృషి చేయాలి. కానీ, ఇలాంటి వారి కృషి పాఠకుల ఆదరణ పొందుతుంది. ప్రజలకు ఉపయోగపడుతుంది. ఆ మేరకు గుర్తింపు కూడా పొందుతారు. పాలగుమ్మి సాయినాథ్ వంటి అగ్రశ్రేణి పాత్రికేయులు రాసే ప్రతీ కథనం ఒక పరిశోధన ఫలితం. మారుమూల గ్రామాలు పర్యటించి కూడు, గూడు లేని బీద జనం జీవితాలే తన కథనాలకు ఇతివృత్తంగా తీసుకోవటం గమనించవచ్చు. అయితే ... ఆయన ఒక్కసారిగా ఆకాశం నుండి ఊడిపడలేదు. అనేక సంవత్సరాల కృషి ఫలితంగానే ఆ స్థాయికి ఎదిగారు. ఇది అనితర సాధ్యమేమీ కాదు. సంసిద్ధత, సాధన కావాలి.

## గిరిజనులు కులాలు కారు

పత్రికలో అవగాహన లోపంతో వార్తలు రాయటం బాధ్యతారాహిత్యమే. తెలుసుకుని రాయటం పాత్రికేయుల బాధ్యత. దీనికి కొన్ని ఉదాహరణలు:

వన్నె తగ్గని సింధూరం శీర్షికతో వచ్చిన ఒక వార్తలో మహిళలు బొట్టు పెట్టుకోవడానికి ఔషధ గుణాలను, శాస్త్రీయతను అంటగట్టి రాసారు. కనీసం కామన్ సెన్స్‌తో ఆలోచించినా ఇందులో నిజం లేదని తెలుస్తుంది. హిందువులకు తప్ప ప్రపంచంలో ఎవరికీ ఈ సంప్రదాయం లేదు. ఉత్తర భారత దేశంలో కూడా బొట్టుకు ప్రాధాన్యత లేదు. ఇది మూఢ విశ్వాసాలకు శాస్త్రీయతను అంటగట్టి ప్రజలను తప్పుదారి పట్టించడమే.

గవర్నర్‌ను కలిసిన ఆదివాసీ నాయకులు అనే శీర్షికతో వచ్చిన మరొక వార్తలో గోండు, లంబాడీ కులాలు .... అని రాసారు. గిరిజనులను గురించిన అవగాహన లోపం కనిపిస్తున్నది. పైగా గిరిజనులు పెద్ద సంఖ్యలో ఉన్న జిల్లాలో ఈ వార్త వచ్చింది. అక్కడి పాత్రికేయులకు కూడా ఈ అవగాహన లోపించటం శోచనీయం. గోండులు, లంబాడీలు తదితర గిరిజనులు తెగలుగానే ఉన్నారు. మానవ జాతి చరిత్రలో ఇది ప్రాథమిక దశ. వీరికి కులం, మతం లేదు. గిరిజన దశ దాటి, స్థిర నివాసం ఏర్పరుచుకుని అభివృద్ధి చెందిన ప్రజలలోనే ...అభివృద్ధి చెందే క్రమంలోనే కులాలూ, మతాలూ ఏర్పడ్డాయి. అందువల్ల గిరిజనులందరూ హిందువులనుకోవటం కూడా పొరపాటు. వారిని గిరిజనులు లేదా ఆదివాసీ తెగలుగానే సంబోధించాలి.

## పండుగలన్నీ ఒకే రకం కాదు

డెబ్భై ఏండ్ల స్వతంత్ర భారతదేశం డెబ్భై ఒకటవ సంవత్సరంలో అడుగు పెడుతున్నది. అయినప్పటికీ దేశంలో మూఢవిశ్వాసాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని రాజ్యాంగం చెబుతున్నది. ప్రజలలో మూఢ విశ్వాసాలను తొలగించేందుకూ, చైతన్యపరిచేందుకు ప్రత్యేక కృషి చేయవల్సిన

బాధ్యత ప్రభుత్వానిది. కానీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు గానీ, కొన్ని రాజకీయ పార్టీలు గానీ మూఢ విశ్వాసాలను రూపుమాపేందుకు ప్రయత్నించటం లేదు. ప్రజలలో శాస్త్రీయ అవగాహన పెరిగితే సమాజంలోని తప్పుడు ధోరణులనూ, ప్రభుత్వాల తప్పుడు విధానాలనూ ప్రశ్నిస్తారు. పెట్టుబడిదారుల, భూస్వాముల దోపిడీని ధోరణులనూ, ప్రభుత్వాల తప్పుడు విధానాలనూ ప్రశ్నిస్తారు. పెట్టుబడిదారుల, భూస్వాముల దోపిడీని కూడా వ్యతిరేకిస్తారు. అందుకే ప్రజలలో శాస్త్రీయ అవగాహన పెంపొందడం వీరికి గిట్టదు. అందువల్ల మూఢ విశ్వాసాలను రకరకాల పద్ధతుల్లో ప్రోత్సహిస్తారు.

పండుగల సందర్భంగా సంస్కృతి పేరుతో మూఢ విశ్వాసాలను ప్రచారంలో పెట్టటం పెరిగింది. మీడియాలో అశాస్త్రీయ భావజాలం ప్రాతిపదికగా కథనాలు రాయటం ఆనవాయితీగా మారింది. శాస్త్రీయ దృక్పథం పెంపొందించవల్సిన బాధ్యతను సాక్షాత్తూ భారత రాజ్యాంగమే నిర్దేశించింది. లౌకిక విలువలకు ముప్పు ఏర్పడ్డ నేటి పరిస్థితులలో దీని ప్రాధాన్యత మరింత పెరిగింది. అందువల్ల ప్రజలను పెద్ద యెత్తున ప్రభావితం చేసే వార్తా పత్రికలలో పనిచేస్తున్న పాత్రికేయులు ఎంతో బాధ్యతాయుతంగా రాయాలి. సామాజిక బాధ్యతను గుర్తెరిగి శ్రద్ధగా రాయాలి.

సామాజిక స్పృహతో, బాధ్యతాయుతంగా నడుస్తున్న పత్రికలలో ఇలాంటి విషయాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా రాయటం అవసరం. ప్రజలను చైతన్య.పరచడం, అలాంటి పత్రికల బాధ్యత. అందుకనుగుణంగా పాత్రికేయులు కూడా శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలి. పాత్రికేయుల అవగాహనారాహిత్యం సమాజానికి నష్టం చేస్తుంది.

ఓ పత్రిక టాబ్లాయిడ్‌లో 'కాంతుల కేళి దీపావళి' పతాక శీర్షికగా వార్త ఇచ్చారు. ఇలాంటి వార్తను పతాక శీర్షిక చేయటం సరైంది కాదు. పండుగలు రకరకాలున్నాయి. శ్రమజీవుల సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే పండుగలు కొన్ని ఉన్నాయి. సామాజిక ప్రాధాన్యత గల్గినవీ ఉన్నాయి. దీపావళి ఈ రెండు రకాలకు చెందిన పండుగ కాదు. దీని చరిత్ర వివాదాస్పదం. చరిత్రలో గిరిజనులనూ, శ్రామికులనూ బ్రాహ్మణీయ శక్తులు రాక్షసులుగా చిత్రీకరించి రాసారు. తమ దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా తిరగబడిన కష్టజీవులను దౌర్జన్యంగా అణచివేసారు. నరకాసుల వధకు సంబంధించిన కథ ఇలాంటిదే.

## ఎల్లవేళలా అప్రమత్తత

**పా**త్రికేయులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తమ చుట్టూ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలించాలి. ప్రజల మీద గానీ, సమకాలీన రాజకీయాల మీద గానీ ప్రభావం చూపించే పరిణామాలను, ఘటనలను తమ దృష్టి నుంచి తప్పిపోకుండా వ్యవహరించాలి. ఆయా ఘటనల ప్రాధాన్యతను గుర్తించి కవర్ చేయాలి. ప్రాధాన్యతను గుర్తించటంలో విఫలమైతే తీవ్ర నష్టం జరుగుతుంది. ఇది పాత్రికేయుల షార్ప్‌నెస్‌కూ, సామర్థ్యానికీ సంబంధించిన విషయం. అవగాహనాలోపం ఉంటే మరింత తీవ్రమైన విషయం అవుతుంది. ఒక తీవ్రమైన ప్రభావం చూపగల ఘటన లేదా పరిణామం జరిగినపుడు దానికి సంబంధించిన వివరాలు, పూర్వపరాలూ మనకు ఎవరైనా పంపితే, వాటిని విశ్లేషించి రాయటంలో గొప్పతనం ఏమీ ఉండదు. పాత్రికేయులెవరైనా చేయగల్గే పని అది. చేయవల్సిన పని కూడా. ఆ మాత్రం కూడా చేయలేని వారు పాత్రికేయులుగా అర్హులు కారు. కానీ పాత్రికేయుల శక్తిసామర్థ్యాలు బయటపడేది, ఆయా ఘటనలకు సంబంధించి వివరాలు అందుబాటులో లేనప్పుడే! ప్రాధాన్యత గల సంఘటన జరిగిందని తెల్సిన తర్వాత, దానికి సంబంధించిన వివరాలు రాబట్టడంలోనే పాత్రికేయుల సామర్థ్యం వ్యక్తమయ్యేది. వివరాలు లేనందువల్ల వార్త ఇవ్వలేకపోయామని చేతులెత్తేయటం పాత్రికేయ వృత్తికి తగదు. రాజకీయ అంశాలను సరిగా అర్థం చేసుకోకుంటేనే వార్తను పాఠకులకు సులభంగా అర్థమయ్యే విధంగా అందించగలం.

## రాజకీయ ప్రాధాన్యత

**పా**త్రికేయులకు రాజకీయ స్పృహ ప్రాధాన్యత గురించి ముందు చెప్పుకున్నాం. దీనికి ఒక ఉదాహరణను చెప్పుకోవచ్చు. దేశంలో ప్రజల జీవితాలను అతలాకుతలం

చేసిన పెద్ద నోట్ల రద్దు సమస్య అత్యంత ప్రాధాన్యత గల్గిన విషయం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన తర్వాత వారం రోజుల వరకు కొన్ని మీడియా సంస్థలు బ్రహ్మరథం పట్టాయి. నోట్ల సమస్యతో కుటుంబాలు సతమతమవటం, బ్యాంకులు, ఏటీఎంల దగ్గర బారులు తీరిన జనానికి నోట్లు దొరకకపోవటం, క్యూలో నిలబడలేక ప్రాణాలు వదిలిన వృద్ధులు, మహిళలు వంటి ఘటనలు పెరగటంతో మీడియా సైతం ప్రజల కష్టాలను ప్రతిబింబించకతప్పలేదు. అత్యధిక మీడియా సంస్థలు మోడీ నిర్ణయాన్ని సమర్థించడానికి పెద్దల ప్రయోజనాలే కారణం. అసలు మీడియా సంస్థలే కార్పొరేట్ గుప్పిట్లో ఉన్న తర్వాత, వాటి ప్రయోజనాలకు భిన్నంగా మీడియా వ్యవహరిస్తుందను కోవటమే అర్థం లేనిది. యాజమాన్యం దిశానిర్దేశాలకు అనుగుణంగా పనిచేస్తున్న పాత్రికేయులకు వాస్తవాలు కూడా తెలుసుకోవాలన్న స్పృహ అవసరం. బతుకుతెరువు కోసం యాజమాన్యం డైరెక్షన్‌కు అనుగుణంగానే రాయవచ్చు గాక. కానీ ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన స్పృహతో పనిచేయాలి.

కాని ప్రజా ప్రయోజనమే పత్రిక ప్రయోజనంగా పనిచేసే నవతెలంగాణ లాంటి పత్రికలలో పనిచేసే సిబ్బందికి ఇలాంటి సంక్లిష్టత ఉండదు. ఇలాంటి సంస్థల్లో అంతర్గతంగానే తగిన అవగాహన కల్పించే ప్రయత్నం జరుగుతుంది. బడా పారిశ్రా మికవేత్తల ప్రయోజనాల కోసం అశేష సామాన్య ప్రజలపైన భారాలు మోపటమే పెద్ద నోట్ల రద్దు సారాంశం. చిల్లర వ్యాపారంలోకి బడా పారిశ్రామికవేత్తలు, విదేశీ సంస్థలను ప్రోత్సహించటం కోసమే ఈ నోట్ల రహిత వ్యాపారం. దీనివల్ల ఇటు సాధారణ ప్రజలు, అటు బ్యాంకు ఉద్యోగులు సతమతమవుతున్నారు. ఇప్పట్లో ఈ సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం లేదు. ఈ సమస్యలకు పాలకులదే బాధ్యత అన్న విషయం పాఠకులకు అర్థమయ్యే విధంగా రాయటమే పాత్రికేయుల బాధ్యత. ఇలాంటి వార్త పాత్రికేయులురాసినపుడు, గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవటం, సరైన అవగాహన కల్పించటం డెస్క్, ఎడిషన్ ఇన్‌చార్జీల బాధ్యత.

## రాజకీయ, చారిత్రక అంశాలపై పరిజ్ఞానం తప్పనిసరి

రాజకీయ లేదా చారిత్రక ప్రాధాన్యత గల విషయాలు రాసేటపుడు వక్రీకరణలు లేకుండా సరిచూసుకోవాలి. ఇలాంటి అంశాల పట్ల తగిన అవగాహన లేనపుడు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Meeru+Journalistula**

* * *